మెదక్, మార్చి 28 : చిన్నారులు ఆడుకునేందుకు వీధుల్లోకి వెళ్లినా, దైనందిన కార్యకలాపాలకు బయటికి వెళ్లిన పెద్దవారైనా.. వీధుల్లో ఒంటరిగా సంచరిస్తుంటే ఎప్పుడు ఏ వైపు నుంచి వచ్చి వీధి కుక్కలు దాడి చేస్తాయో తెలియని భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఇద్దరు చిన్నారులపై కుక్కల దాడి చేశాయి. వీధి కుక్కల నియంత్రణకు, వాటి సంక్షేమానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చేపట్టాల్సిన చర్యలు పట్టణాలు, గ్రామాల్లో అమలుకావడం లేదు. దీంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగి గుంపులుగా సంచరిస్తూ దాడులకు తెగబడుతున్నాయి. వీధుల్లో కుక్కల బారిన పడుతున్న చిన్నారులు, పెద్దలకు గాయాలే కాదు కుక్కకాటు కారణంగా రేబిస్ వ్యాధి సంక్రమించే ప్రమాదం ఉంది. కుక్కకాటుకు గురికావడమే కాదు కొన్నిసార్లు దాని లాలాజలం కారణంగా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు వెంటనే బయటకు కనిపించకపోయినా మూడు మాసాల వరకు ఎప్పుడైనా బయటపడవచ్చు. జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు మొదట కనిపించి రోజులు గడుస్తున్న కొద్దీ ఆ మనిషి ప్రవర్తన విపరీతంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ కారణంగా కుక్కకాటుకు గురైన సందర్భంలో వెంటనే వైద్యులను సంప్రదించి యాంటి రేబీస్ చికిత్స తీసుకోవల్సి ఉంటుంది. జిల్లా కేంద్ర ఆస్పత్రి ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటుకు అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.








# భయపెడుతోన్న బౌబౌ

## విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు

# మద్యం సరఫరా

- ఉదయం 7 గంటలకే తెరుచుకుంటున్న పర్మిట్ రూమ్‌లు, మద్యం దుకాణాలు
- మైనర్ బాలుడితో పనులు చేయిస్తున్న యజమానులు
- చట్టాలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై చర్యలు ఎప్పుడో ?

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 28:**
నారాయణఖేడ్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని లైసెన్స్ ఉన్న మద్యం దుకాణాల నుంచే బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం తరలింపు జరుగుతోందన్న ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారం, ఉదయం 7 గంటలకే పర్మిట్ రూమ్‌లు, మద్యం దుకాణాలు తెరుచుకోవడం, మైనర్ బాలుడితో పనులు చేయించడం వంటి చర్యలు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

మిగతా 2లో...






4 లో..

## వైభవంగా రథోత్సవం..

# విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా

**- ఉదయం 7 గంటలకే తెరుచుకుంటున్న పర్మిట్ రూమ్‌లు, మద్యం దుకాణాలు**

**- మైనర్ బాలుడితో పనులు చేయిస్తున్న యజమానులు**

**- చట్టాలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై చర్యలు ఎప్పుడో ?**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 28:**
నారాయణఖేడ్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని లైసెన్స్ ఉన్న మద్యం దుకాణాల నుంచే బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం తరలింపు జరుగుతోందన్న ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారం, ఉదయం 7 గంటలకే పర్మిట్ రూమ్‌లు, మద్యం దుకాణాలు తెరుచుకోవడం, మైనర్ బాలుడితో పనులు చేయించడం వంటి చర్యలు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. లైసెన్స్ ఉన్న దుకాణాల నుండి రోజు ఉదయం ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా బెల్టుషాపులకు మద్యం తరలిస్తున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు :**
లిక్కర్ షాపుల స్టాక్, అమ్మకాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం,
అక్రమ బెల్ట్ షాపులను గుర్తించి సీజ్ చేయడం, ఎక్సైజ్ మరియు పోలీస్ సంయుక్త దాడులు చేపట్టడం
వాహనాల తనిఖీలు చేయడం, మద్యం సరఫరా చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చు. సామాజిక ప్రభావం: బెల్ట్ షాపుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత మద్యం వైపు ఆకర్షితమవుతుండటం, కుటుంబాల్లో వివాదాలు




పెరగడం వంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది కేవలం అక్రమ వ్యాపారం మాత్రమే కాకుండా, సామాజిక సమస్యగా మారుతోంది.

**మద్యం దుకాణాలు, పర్మిట్ రూమ్ లకు సమయం పరిమితులు:**
మద్యం దుకాణాలు, పర్మిట్ రూమ్‌లకు సమయం సాధారణంగా ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 లేదా 11 గంటల వరకు మాత్రమే నిర్వహించాలి. ఈ సమయాలను అతిక్రమించి విక్రయాలు జరపడం చట్ట విరుద్ధం. నిబంధనలు ఉల్లంఘిస్తే మొదటి తప్పిదానికి భారీ జరిమానా , ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు, పునరావృతమైతే లైసెన్స్ సస్పెన్షన్ తీవ్రమైన ఉల్లంఘనలైతే లైసెన్స్ రద్దు, పర్మిట్ రూమ్ సీజ్ చేసి మూసివేత చేయవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు అతిక్రమిస్తున్న మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మనత్వం చాటుకున్న వెంకటాపూర్ గ్రామస్తులు

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 28:
నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన చాకలి అంజయ్య ఆకస్మిక మృతి చెందగా, ఆయన కుటుంబానికి రూ. 41,500 ఆర్థిక సహాయం చేసి గ్రామస్తులు తమ మనత్వాన్ని చాటుకున్నారు. శనివారం ఈ ఆర్థిక సహాయాన్ని అంజయ్య కుటుంబానికి గ్రామ సర్పంచ్ సురేష్ , గ్రామస్తుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఇంటికి



పెద్దదిక్కైన అంజయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో ఇద్దరు చిన్న పిల్లలు తండ్రిని కోల్పోయారని భావోద్వేగానికి గురయ్యారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, గ్రామస్తులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి అంత్యక్రియల నిమిత్తం రూ. 41,500 ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, సౌకర్యాలు సిఐటియు తోనే సాధ్యం

**కార్మిక సంక్షేమమే సిఐటియు లక్ష్యం**

**సీఐటీయూలో చేరిన బిఎంఎస్, హెచ్ఎంఎస్ నాయకులు**

**జహీరాబాద్, మార్చి 28(ప్రజా జ్యోతి న్యూస్)**
అనేక పరిశ్రమల్లో సిఐటియు ఆధ్వర్యంలోనే మెరుగైన వేతన ఒప్పందాలు, సౌకర్యాలు సాధిస్తున్నామని, కార్మికుల సంక్షేమమే సిఐటియు లక్ష్యంగా పనిచేస్తుందని కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వ హిస్తుందని ఉద్యమాలు పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవడం సాధ్యమవు తుందని అందుకు సిఐటియు ఆధ్వర్యంలో అనేక పరిశ్రమల్లో మెరుగైన వేతనం ఒప్పందాలు చేయడం ద్వారా కార్మికులు యాజమాన్యాల మెడలు వంచి హక్కులు సాధించి పెడుతున్న సంఘం సిఐటియు మాత్రమేననీ సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. శనివారం రాక్ వూల్ పరిశ్రమ ఎన్నికల సందర్భంగా కార్యకర్తల సమావేశంలో పాల్గొని మల్లేశం మాట్లాడుతూ కార్మికులు హక్కుల కోసం ఐక్యం కావాలని పరిశ్రమల్లో కేవలం సిఐటియు మాత్రమే మెరుగైన వేతన ఒప్పందాలు సౌకర్యాలు సాధిస్తున్న విషయం జగమెరిగిన సత్యం అని అందుకు, ఆకర్షితులై రాకూల్ పరిశ్రమలో బిఎంఎస్ హెచ్ఎంఎస్ యూనియన్ల నుండి సిఐటియులో చేరడం శుభపరిణామం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాకూల్ పరిశ్రమ ఎన్నికల్లో కూడా సిఐటియు ఘనవిజయం సాధించేయడం ద్వారా మెరుగైన వేతనం



ఒప్పందం సౌకర్యాలు సాధనకు, చేయడానికి ఉపయోగపడు తుందని యాజమాన్యం మెడలు వంచడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో బియంఎస్ సెయింట్ (గోబెన్) బియంఎస్ కమిటీ సభ్యులు, రాక్ వూల్ జనరల్ సెక్రెటరీ ఎన్.జనార్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్, హెచ్ ఎంఎస్ మాజీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కిష్టయ్య, నాయకులు మానయ్య, రంజిత్ రెడ్డి తది తరులను సిఐటియూ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బీరం మల్లేష్ సిఐటియూ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ వివిధ యూనియన్ల ప్రధాన కార్యదర్శులు, నాయకులు నర్సయ్య, నారాయణ, జనార్ధన్ రెడ్డి, ప్రశాంతి, సందీప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రశాంత్, కిష్టయ్య, మానయ్య, రంజిత్ రెడ్డి, శ్రీకాంత్ శివరామరావు, మంజూరలి తదితరులు ఉన్నారు.

# శ్రీ ఆంజనేయ హనుమాన్ స్వాముల మండల బిక్ష నిర్వాహణ

**కల్హే ర్. 28.మార్చి. (ప్రజాజ్యోతి)**



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం మార్డి గ్రామంలో శనివారం హనుమాన్ స్వాముల మండల భిక్ష కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో స్వాములు భజనలు, నృత్యాలతో అలరించారు. 'జై శ్రీరామ్' జై జై శ్రీరామ్ జానకి రామ్ వల్లభరామ్ పురుషోత్త ం కళ్యాణ్రామ్ కోదండ రామ్ అనే నినాదాలతో సభ నామస్మరణతో హనుమాన్ ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ వేడుకలో చుట్టుపక్కల గ్రామాల హనుమాన్ మాలధారులు, స్వాములు కన్య స్వాములు.గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భజన భక్తులు భక్తి పై ఆసక్తి ఉన్న భక్తులు తదితరులు హనుమాన్ దీక్ష దారుల మాల నిర్వహణ కార్యక్రమాన్ని వీక్షించి ధరించినట్లు వారు చెప్పారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు లబ్ధిదారులకు అందించిన మాజీ ఎమ్మెల్యే యం. భూపాల్ రెడ్డి



**కల్హేర్ 28.మార్చి. ప్రజాజ్యోతి**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శనివారం నారాయణాఖేడ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేతుల మీదుగా సీఎంర్ఫ్ చెక్కును అందజేశారు. లబ్ధిదారు చాకలి నిర్మలకు రూ.30,000 విలువైన చెక్కును పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడు అర్హత ఉండి తమ ఆరోగ్య సమస్యపై ఖర్చు అయినటువంటి పూర్తి మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధి పొందవచ్చునని తెలిపారు బీద బలహీన. ఆర్థికంగా వెనుకబడిన వారికి అందరికీ ఈ సౌకర్యం చాలా ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహా రెడ్డి. బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుతదితర నాయకులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ..

**-ఖేడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 28:**



సమాజ హితం కాంక్షిస్తూ, సమస్త ప్రాణుల సంరక్షణే తమ లక్ష్యమని ఖేడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ అన్నారు. శనివారం నెట్ డాటా డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ సహకారంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుర్గ భవానికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామాగ్రి, క్రీడా సామాగ్రి పంపిణీతో పాటు రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి చికిత్స శిబిరాలు నిర్వహిస్తూ సమాజానికి సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం రాజశేఖర్, జోన్ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు జైపాల్ రెడ్డి, హమీద్, దశరథ్, దన్ సింగ్, చంద్రశేఖర్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్..

**సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి**



**జహీరాబాద్, మార్చి 28(ప్రజా జ్యోతి న్యూస్)**
శనివారం జరగుతున్న జాతీయలోక్ అదాలత్‌ను పునస్కరించుకొని స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దాసరి బ్లెస్సి కక్షిదారులకు తగు సూచనలు చేశారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ రాజి మార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసు రాజీ చేసుకోవడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదాచేసుకున్న వారావుతారని సూచించారు. బాధితులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, పబ్లిక్ ప్రాసెక్యూటర్ అరవింద్ కిరణ్ కుమార్, న్యాయవాదులు, పోలీసు అధికారులు మీడియా ప్రతినిధులు, కోర్టు సిబ్బంది మరియు పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 545 కేసుల పరిష్కారం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 28:**




నారాయణఖేడ్ మున్సిఫ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 545 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ న్యాయమూర్తి మంథని శ్రీధర్ తెలిపారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజలు తమ వివాదాలను త్వరితగతిన మరియు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికగా నిలుస్తుంది అన్నారు. పరస్పర అంగీకారంతో, రాజీ కుదుర్చుకొని పోలీసులు, లాయర్ల సహాయంతో శాంతియుతంగా కేసులు కొట్టివేసుకోవడానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సిఐలు, ఎస్సైలు, రెవిన్యూ, ఎక్సైజ్, బ్యాంక్, ఫైనాన్స్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కుటుంబాలను పరామర్శించిన పెద్ది సుదర్శన్ రెడ్డి

**కొత్తగూడ మార్చి 28 ప్రజాజ్యోతి :**
కొత్తగూడ మండలంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నేత రాష్ట్ర నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం నాడు ఓటాయి గ్రామంలో స్వేరో రాష్ట్ర నాయకులు చింత సదానందం మాతృమూర్తి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించారు. మరియు పోగుళ్లపల్లి బిఆర్ఎస్ పార్టీ సినీయర్ నాయకులు కొమ్మానబోయిన మల్లయ్య సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం కొత్తగూడ గాంధీనగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధారం సమ్మయ్య చిన్న కొడుకు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మీ కుటుంబాలకు అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారాం మండల పార్టీ అధ్యక్షులు కొమ్మానబోయిన వేణు, ఈర్ప సూరయ్య, ఓడిసిఎమ్ఎస్ వైస్ చైర్మన్ దేసిడి శ్రీనివాస్ రెడ్డి, ఈసం సమ్మయ్య కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, మాజీ సర్పంచులు అజ్మీర రవి, అజ్మీర రమేష్, పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6వ తేదీలోపు అప్లై చేసుకోండి..

### జర్నలిస్టులకు అక్రెడిటేషన్ గడువు

**హైదరాబాద్,మార్చ్ 28 :**
తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె పలు వివరాలు వెల్లడించారు. జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు విద్యార్హతల సర్టిఫికెట్లు ఇండిపెండెంట్ జర్నలిస్టులు కటింగ్లతో పాటు సంబంధిత ఎడిటర్ పత్రికకు వార్తలు రాసినట్లు ధ్రువీకరించే లేఖ సంబంధిత అర్హత పత్రాలను జత చేయడంతో పాటు తాము వేరే ఇతర వృత్తులలో అనగా సొసైటీ చైర్మన్, డైరెక్టర్ ప్రభుత్వ ఉద్యోగం, న్యాయవాద వృత్తి, సర్పంచ్ తదితర ఇతరత్రా పదవుల్లో కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ జతచేసి హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయాల లో అందజేయాలని, అప్లికేషన్‌ను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై సంబంధిత అధికారులకు కఠిన చర్యలకై ఆదేశాలు ఇవ్వనున్నట్లు స్పెషల్ కమిషనర్ వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండు సార్లు సమావేశమై జీఓ అమలు, విధి విధానాలపై చర్చించిందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను సమీక్షిస్తూ, అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేసే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# ప్రపంచానికి మూలవిరాట్టు ఆడపిల్లలు !

### పుట్టడం ఎందుకు శుభం అంటారు? ప్రపంచానికి మూల ఆధారం కేవలం స్త్రీ

### గరుడ పురాణం చెప్పే రహస్యం







**కల్వ ర్ 28 మార్చి (ప్రజాజ్యోతి)**
ఏరంగంలో చూసిన ఆడపిల్లలు ఆదిపత్యం చలించాలంటే వారికి సరైన సూచనలు మార్గదర్శకత్వం సలహాలు ధ్రుటుత్వత్వం. మనోధైర్యం. ఆనాటి జరిగిన రామాయణం మహాభారతం ఎలాంటి ఘట్టాలలో ఆయన మొదటి మెట్టు ఆది గురువు ఆది శక్తిగా అవతరించిన నారీశక్తి అదే స్త్రీ శక్తి స్త్రీలను గౌరవించడం వారి యొక్క మనస్తత్వాన్ని అనుకరించి అన్ని రకాల సహాయసకారులు అందించడానికి ముందుండాలని ప్రపంచంలో ప్రతి సంవత్సరం మార్చి నెలలో స్త్రీ యొక్క ఆజ్ఞపై స్త్రీ విమోచన దినముగా నిర్వహించడం జరుగుతుంది. భారతదేశంలో ఉక్కు మనిషిగా పేరు ప్రఖ్యాతలు కాంచినా దివంగత నేత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మరియు శ్రీలంక అధినేత. బంగ్లాదేశ్. గత కొన్ని శతాబ్దాలు నుంచి ఆడపిల్లల యొక్క చదువు శ్రద్ధ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు గత సంవత్సరం జరిగిన ఆపరేషన్ సింధూరం కి నాయక్ నాయకత్వం వహించిన మహిళా మణి సోఫియా ఖురేషి. ఒక మహిళ అనే ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలి. అడపిల్ల పుట్టడం కేవలం అనుకోని సంఘటన కాదు. కొన్ని ఇళ్లలో ఆడపిల్ల పుట్టిన తర్వాత, పరిస్థితులు ఆకస్మికంగా మారడం గమనించవచ్చు. కొన్నిసార్లు ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది, మరికొన్నిసార్లు ఇంట్లో వాతావరణం మరింత సానుకూలంగా, శాంతియుతంగాచాలా మంది దీన్ని కేవలం యాదృచ్ఛికం అని భావిస్తారు, కానీ జ్యోతిష్య శాస్త్రం, గరుడ పురాణం ప్రకారం, ఆడపిల్ల పుట్టడం ఒక ప్రత్యేక సంకేతం కావచ్చు. ప్రాచీన గ్రంథాల ప్రకారం, కేవలం సంతానం మాత్రమే కాకుండా, ఆడపిల్ల కుజ శక్తికి వాహకం అని చెప్పబడింది. ఆమె జాతకంలో కొన్ని గ్రహ సంయోగాలు కుటుంబ భవిష్యత్తును సానుకూలంగా మార్చగలవు.గ్రహాలు, వారి ప్రభావం చంద్రుడు – భావోద్వేగ సమతుల్యత, కుటుంబ సభ్యుల మధ్య అవగాహన, సానుకూల అనుబంధాలను కలిగిస్తుంది. శుక్రుడు – ఆనందం, వైభవం, ఆర్థిక శ్రేయస్సు. శుక్రుడు బలంగా ఉంటే, ఆడపిల్ల రాకతో ఇంటి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి ఇది సూచన. గురు గ్రహం – జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టానికి ప్రతీక. గురు శుభస్థితిలో ఉంటే, ఆడపిల్ల చదువులో లేదా వృత్తిలో పురోగతి సాధించడం ద్వారా కుటుంబ సంపూర్ణ అభివృద్ధికి దారి తీస్తుంది. ప్రాచీన కాలంలో కూడా ఆడపిల్లను "లక్ష్మీదేవి స్వరూపం" అని పిలిచేవారు. ఆమె స్వభావం సున్నితంగా, సమతుల్యంగా ఉండటం వలన ఇంట్లో సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. వాస్తవ జీవితం ఉదాహరణ మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో ఒక కుటుంబం నిరంతరం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుండగా, ఆడపిల్ల పుట్టిన తర్వాత తండ్రికి కొత్త ఉద్యోగం రావడం వల్ల కుటుంబ పరిస్థితి మెరుగుపడటానికి ప్రారంభమైంది. వారు దీన్ని కేవలం విధి నిర్ణయంగా భావించగా.. గరుడ పురాణం, జ్యోతిష్య శాస్త్రం దీనిని ఆడపిల్ల జాతకంలోని శుభయోగాలతో ముడిపెడుతుంది.ఆడపిల్ల ప్రభావం: క్రమంగా, స్థిరంగా.. ప్రతి ఆడపిల్ల తక్షణమే పెద్ద మార్పు తీసుకురాకపోవచ్చు. కానీ, మార్పు క్రమంగా, ఆమె జాతకం, కుటుంబ వాతావరణం, అవకాశాల కలయిక ద్వారా వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా, కుటుంబంలో ఆడపిల్లకు ప్రేమ, విద్య, అవకాశాలు లభిస్తే, ఆమె నిజంగా ఇంటి వాతావరణాన్ని, ఆర్థిక పరిస్థితిని సామాజిక గుర్తింపును మార్చే శక్తి కలిగినవారిలా ఉంటారు. (డిస్క్లైమర్ : ఈ వార్తలోని సమాచారం జ్యోతిష్య శాస్త్రం, మత విశ్వాసాలపై వారి వారి యొక్క విశ్వాసులపై ఆధారపడి ఉంటుంది కావున వార్తలోని నిజ నిజాలను అంచనా వేయడం జరుగుతుంది అంతే కానీ ఎవరికి ఎలాంటి విశ్వాసులపై ఎటువంటి భంగం వాటిల్లకూడదని కోరుకుంటున్నాం

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్సై ప్రమోద్ కుమార్**

ప్రజాజ్యోతి పెద్దవంగర మర్చి 28 : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్క వాహన దారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ప్రమోద్ కుమార్ ఒ ప్రకటనలో తెలిపారు. అరైవ్ అలీవ్ భాగంగా అదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్క వాహన దారుడు ఉచితి కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అయన కోరారు.

# స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన టీజిఐఐసీ చైర్మన్ నిర్మలా రెడ్డి



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: మార్చి 28:**
క్రీడాభివృద్ధిలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజిఐఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజిఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాభివృద్ధిలో భాగంగా సుమారు రూ. 20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. యువత లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ... సుమారు పది సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ స్విమ్మింగ్ పూల్ సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పూల్‌ను మరమ్మతులు చేయించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. పట్టణ ప్రజలకు మెరుగైన క్రీడా వసతులు కల్పించడం తమ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు. యువజన సంక్షేమశాఖ, స్పోర్ట్స్ అథారిటీ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో స్విమ్మింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తుందని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్‌ను పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంచుతూ నెలవారీ, మూడు నెలల, ఆరు నెలల కార్డుల రూపంలో రేట్లు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి వయస్సు వారికి అనుకూలంగా సమయాలను కూడా కేటాయించినట్లు వెల్లడించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, యువత పాల్గొనాలని అఖిలేష్ రెడ్డి కోరారు. స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగం సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి అభివృద్ధికి నిధుల కోసం ఎమ్మెల్యే వరుస విజ్ఞప్తులు



**ప్రజాజ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం చేయ డానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గానికి చెందిన పలు శాఖల మంత్రులకు వరుసగా లేఖలు రాసి కీలక నిధుల మంజూరు కోరారు. మొదటగా సంగారెడ్డిలో నిర్మాణంలో ఉన్న మినీ హజ్ హౌస్ పూర్తి చేయడానికి అదనంగా రూ.2 కోట్లు మంజూరు చేయాలని మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ ను కోరారు. ప్రారంభంలో మంజూరైన నిధులు పూర్తిగా వినియోగిం చినప్పటికీ, పెరిగిన వ్యయాల కారణంగా ఇంకా నిధులు అవసరమని పేర్కొన్నారు. అలాగే సదాశివపేట మండలంలో నిర్మాణంలో ఉన్న కొత్త ఎంపిపి భవన పనులు పూర్తిచేయడానికి అదనంగా రూ.1 కోటి మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి. అనసూయ సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మొదటి అంతస్తు స్లాబ్ వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా సంగారెడ్డి నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి ఎస్డిఎఫ్, ఎంఆర్ఆర్ నిధులను తిరిగి మంజూరు చేసి విడుదల చేయాలని కూడా కోరారు. 27 రహదారి ప్రాజెక్టుల్లో కేవలం 6 మాత్రమే పూర్తవగా, మిగిలినవి రద్దయ్యాయని, అలాగే ఎంఆర్ఆర్ కింద అనేక పనులు పెండింగ్ బిల్లుల కారణంగా నిలిచిపోయాయని వివరించారు.

ఈ నేపథ్యంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి రద్దయిన పనులను తిరిగి మం జూరు చేస్తే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మూడు ప్రధాన అంశాలపై నిధులు మంజూరైతే సంగారెడ్డి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, పరిపాలన సేవలు,సామాజిక సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయన్నారు .

# రోడ్డు పనులు ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే ధర్నా



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 28:**
ఖేడ్ నుండి సిర్గాపూర్ మీదుగా మాసన్ పల్లి వరకు వెంటనే రోడ్డును ఏర్పాటు చేయాలని, పనులు వేగవంతం చేయాలంటూ శనివారం ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి సిర్గాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో మంజూరు చేయించిన రోడ్డును అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు. కాంగ్రెస్ పాలకులు రోడ్డును పూర్తి చేయకపోగా, కొన్నిచోట్ల రోడ్డును తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయినా రోడ్డును నిర్లక్ష్యం చేస్తున్నారని హెద్దేవా చేశారు. ఇప్పటికైనా పనులు ప్రారంభించి వెంటనే పూర్తిచేయాలని లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, సర్పంచ్ తుకారం, ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచులు భూమ్ రెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్, బాలయ్య, బాలాజీ రావు, మాజీ ఎంపీటీసీలు శాంతాబాయి, రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు, యువత అధ్యక్షులు నర్సాగౌడ్, నాయకులు హనుమంత్ రెడ్డి, వసీం, జబ్బర్, మహేందర్ గౌడ్, ప్రసాద్, ప్రభుగౌడ్, సాయిలు, సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, ధర్మానాయక్, మహేందర్ గౌడ్,బినారియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం

**అష్టోత్తర శతఘటాభిషేకంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు**

**స్వామివారిని దర్శించుకున్న శ్రీ మాధవనంద సరస్వతి స్వామి, జిల్లా అదరపు ఎస్పి మహేందర్**



జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరి రోజు శనివారం ప్రధాన అర్చకులు నారాయణచార్యులు నరసింహచార్యులు వెంకట్ చార్యులు వైద్య శ్రీనివాస్ శర్మ. శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలంకరించిన ఘటాలను మహిళా భక్తులు నెత్తిన పెట్టుకొని ఊరేగింపు చేపట్టారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు, 108 కలాశాల జలంతో పూజలు నిర్వహించారు. స్వామివారిని శ్రీ మాధవనంద సరస్వతి స్వామి జిల్లా అదనపు ఎస్పి మహేందర్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాదాశీర్వచనం, పండిత సన్మానంతో వార్షిక బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

**వైభవంగా రథోత్సవం..**
శ్రీరామ నవిమి ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామి వారి దివ్య రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వే ళాతాళాలు, తీన్మార్ దప్పులు, బాణాసంచా వెలుగుల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఊరేగించారు. రథాన్ని లాగేందుకు భక్తులు. యువకులు పోటీ పడ్డారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ బృందం, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ వికాసానికి బాటలు..!

**ముగిసిన వార్డు సభ్యుల 'శిక్షణ'**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
స్థానిక సంస్థల బలోపేతమే ధ్యేయంగా నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా కొనసాగిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. మొదటి విడతలో భాగంగా 11 గ్రామ పంచాయతీల నూతన వార్డు సభ్యులు ఈ శిక్షణా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ మహమ్మద్ మోఅజ్జమ్ హుస్సేన్ సభ్యులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

**విధుల్లో నిర్లక్ష్యం వద్దు: ఎంపీడీఓ**
ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు తమ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ మోఅజ్జమ్ హుస్సేన్ అన్నారు. పంచాయతీ రాజ్ చట్టాలు, నిధుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.